నేడు రొమ్ము కేన్సర్‌పై అవగాహన శిబిరం

సుభాష్‌నగర్: సూరారం కాలనీ లూయిస్ బ్రెయిలీ భవనంలో బుధవారం క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో గ్రాన్యూల్స్ ట్రస్ట్, ఏఐజీ ఆసుపత్రి సౌజన్యంతో మహిళలకు ఉచిత రొమ్ము కేన్సర్ పరీక్షలతో పాటు అవగాహన కల్పించనున్నారు. ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 3:30 గంటల వరకు కొనసాగే ఈ శిబిరంలో బ్రెస్ట్ అంకాలజిస్ట్, అంకాప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ ప్రగ్నా చిరుగుపాటి పరీక్షలు నిర్వహించనున్నారు. 20 సంవత్సరాలు పైబడిన మహిళలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



విద్యార్థులకు మొక్కల పెంపకంపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్

నిజాంపేట్: స్వచ్ఛమైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ అన్నారు. మంగళవారం ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మొక్కలు నాటించారు. కార్యక్రమంలో ఎంఈడీఏ శ్రీనివాసరావు, భవానీ ప్రసాద్, రమేష్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ



రంగారెడ్డినగర్: ఆత్మీయుల స్మారకర్థం సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేష్ అన్నారు. కొవిడ్ సమయంలో మృతి చెందిన బాలానగర్‌కు చెందిన సౌరభ్‌మోడీ 27వ జయంతిని పురస్కరించుకుని రంగారెడ్డినగర్ డివిజన్ చెన్నారెడ్డినగర్‌లోని ప్రభుత్వం మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అరుణాదేవి, సోషల్ వర్కర్ సునీత, డాక్టర్ కిరణ్, విష్ణు, శివరంజని, ఏక్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీశైలంగౌడ్ జన్మదిన వేడుకలు

భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు



శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు జయరామ్, లక్ష్మారెడ్డి, రషీద్, కృష్ణాగౌడ్

కుత్బుల్లాపూర్: మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పలు ప్రాంతాల నుంచి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఓరుగంటి అఖిల్ సాయి, బుచ్చిరెడ్డి, అబ్దుల్ ఆరీఫ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జయరాం, గౌరిగి బాలప్ప, సదానందం, వేణు కుమార్ తదితరులు పెద్ద ఎత్తున కార్యకర్తలతో తరలివచ్చారు. అంతకు ముందు చిత్తరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మేడ్చల్‌లో ఉన్న శివాలయాన్ని సందర్శించారు. బంధువులు శ్రేయోభిలాషుల మధ్య కేక్ కట్ చేశారు. పలు ప్రధాన చౌరస్తాలను కటౌట్లు, బ్యానర్లు, పోస్టర్లతో నింపేశారు.



తల్వార్‌తో కేక్ కట్ చేస్తున్న శ్రీశైలంగౌడ్



శ్రీశైలంగౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కుటుంబ సభ్యులు



శ్రీశైలంగౌడ్‌ను సన్మానించిన ఓరుగంటి అఖిల్‌సాయిగౌడ్

ఇప్ప చెట్లపై అవగాహన

సుభాష్‌నగర్: బహదూర్‌పల్లిలోని అటవీ జీవ వైవిధ్య సంస్థ (ఐఎఫ్‌బీ) ఆధ్వర్యంలో మంగళవారం అటవీ బీట్ ఆఫీసర్లకు ఇప్ప చెట్ల జన్యూపరమైన మెరుగుదల, ఇప్ప ఉత్పత్తులను పెంపొందించడం అనే అంశాలపై ఏబీసీఆర్‌పీ-3 ప్రాజెక్ట్‌లో భాగంగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఐఎఫ్‌బీ డైరెక్టర్ ఐఎఫ్ఎస్ వెంకట్‌రెడ్డి, శాస్త్రవేత్తలు విప్ప చెట్ల ప్రాముఖ్యత, ఉత్పత్తులు, ఔషధ గుణాలు, వాటి పెంపకం ఆవశ్యకతలను వివరించారు. అదే విధంగా ఇప్ప మొక్కలకు అంట్లు కట్టడం, తదితర అంశాలను ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. కార్యక్రమంలో 60 మంది బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



ఘనంగా మర్రి రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

దుండిగల్: మల్కాజిగిరి ఎమ్మెల్యే, ఎంఎల్ఆర్ విద్యా సంస్థల సెక్రటరీ మర్రి రాజశేఖర్‌రెడ్డి జన్మదినాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంఎల్ఆర్ఐటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దుండిగల్‌లోని కళాశాల ఆవరణలో తలసేమియా పిల్లల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరంలో 200 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని 500 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. కార్యక్రమంలో ఎంఎల్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రావు, డీన్ డాక్టర్ రాధికదేవి, అరుంధతి ఆసుపత్రి డీన్ డాక్టర్ ఉదయ్ కుమార్, అరుంధతి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఉదయ్‌రంజన్‌గౌడ్ పాల్గొన్నారు.

హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు నేడు మండల స్థాయి సెలక్షన్స్

నిజాంపేట్: బాచుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో బుధవారం 10 గంటలకు హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో నాలుగో తరగతిలో ప్రవేశం కొరకు మండల స్థాయి సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు బాచుపల్లి ఎంఈఓ రామకృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఎంపిక విధానం.. అర్హతలు

01-09-2016 నుంచి 31-08-2017 పుట్టినటువంటి విద్యార్థులు అర్హులు. 2025-26 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతూ ఉండాలి. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, 6, 10 మీటర్ల షటిల్ పరుగు, వర్టికల్ జంపింగ్, త్రోబాల్, 800 మీటర్ల పరుగు ఇవి అర్హతలు. ఆన్‌లైన్‌లో అప్‌లై చేసుకునే వారు బుధవారం బాచుపల్లి జడ్పీహెచ్ఎస్‌లో పేరు నమోదు చేసుకోవాలి. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న బోనాఫైడ్, బర్త్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్టు సైజ్ ఫొటో ఆన్‌లైన్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా విద్యార్థులు తీసుకురావాలని సూచించారు.

‘అమ్మమాట- అంగన్‌వాడీ బాట’ ర్యాలీ

సుభాష్‌నగర్: అమ్మమాట-అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం సూరారం, బాలయ్యనగర్‌లలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు బ్యానర్లతో అంగన్‌వాడీల్లో చిన్నారులను చేర్పించాలని ర్యాలీ నిర్వహించారు. బాలయ్యనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సీడీపీవో రేణుక హాజరయ్యారు. అంగన్‌వాడీల్లో చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



చిన్నారులకు ఆహ్వానం పలుకుతున్న సీడీపీవో రేణుక

ప్రభుత్వ స్థలం కబ్జాపై ఫిర్యాదు



సుభాష్‌నగర్: ప్రభుత్వ భూమిని ఆక్రమించి విక్రయిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం బాచుపల్లి కౌసల్య కాలనీకి చెందిన ఆశాజ్యోతి ఉమెన్ నెట్ వర్క్ సభ్యురాలు మాల్యాల రమణి కుత్బుల్లాపూర్ మండల డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్‌రావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 445లో కొంత భూమి ఉందని, దానికి ఆనుకుని ఉన్న సర్వే నెంబరు 12లోని ప్రభుత్వ భూమిలో దాదాపు 2 ఎకరాలను ఆక్రమించి కాంపౌండ్ నిర్మించారన్నారు. దాదాపు రూ.50 కోట్లు విలువ చేసే సదరు స్థలానికి తప్పుడు డాక్యుమెంట్లను సృష్టించి ఇటీవల విక్రయాలు చేపట్టినట్లు తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు.

సామూహిక లలితా సహస్ర పారాయణం

కుత్బుల్లాపూర్: గాజులరామారం చిత్తరమ్మ ఆలయంలో మంగళవారం లలితాసహస్ర పారాయణం నిర్వహించారు. సంవత్సర కాలంగా స్ప్లెండర్ అపార్ట్‌మెంట్‌కు చెందిన రాధ నేతృత్వంలో ముగ్గురితో ప్రారంభమైన ఈ కార్యక్రమం 80 మంది మహిళలు సభ్యులుగా చేరారు. ప్రతి మంగళవారం చిత్తరమ్మ ఆలయంలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నామని ఇందులో పాల్గొని మహిళలకు ఎలాంటి షరతులు లేవని, ఎవరైనా ఇందులో సభ్యత్వం తీసుకోవచ్చని రాధా పేర్కొన్నారు.



వసతుల కల్పనకు నిరంతరం కృషి



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్: వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ సాయిహనురాగ్ కాలనీ రోడ్డు నంబర్ 7ఏ, 7బీసీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కొ రాజశేఖర్‌రెడ్డి, వన్‌రెడ్డి, రాజేందర్, షబ్బీర్, హనుమంతు, శ్రీధర్‌గౌడ్, దుర్గా శ్రీనివాస్, జితేందర్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

జగద్గిరిగుట్ట: బడ్జెట్ స్కూళ్ల సమస్యలను దృష్టిలో పెట్టుకొని పాఠశాల యాజమాన్యాలకు సహకరించాలని ట్రస్మా నేతలు కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ట్రస్మా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు డీఈఓ విజయ్ కుమారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో బడ్జెట్ పాఠశాలలను ఇబ్బందులు పెట్టే విధంగా అనుమతులు లేకుండా పాఠశాలలు పుట్టుకొస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టి, వీటిపట్ల తల్లిదండ్రులు అప్రమత్తమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి, జిల్లా నాయకులు గడ్డమీది బాలరాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.